ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA
VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 335 శనివారం 30-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..



# రైతులూ..ఉచ్చులో పడొద్దు

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**

రైతులు బీఆర్ఎస్ పన్నిన ఉచ్చులో పడొద్దని, ఆ పార్టీ నేతలు చెప్పే మాయమాటలు నమ్మి కేసుల పాలు కావొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూసేకరణ చేయకుండా పరిశ్రమల ఏర్పాటు ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చరిత్రలో ఎక్కడా భూసేకరణ చేయనట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌కు భూసేకరణ చేయలేదా? అని నిలదీశారు. ఆ సమయంలో తాము కూడా ఇలాగే దాడులు చేసేలా ప్రజలను రెచ్చగొడితే ప్రాజెక్టులు కట్టేవారా? అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోపే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత దేశంలో తమకే దక్కిందన్నారు. శనివారం.. మహబూబ్‌నగర్ సమీపంలోని అమిస్తాపూర్ వద్ద మూడు రోజులుగా జరుగుతున్న రైతు పండుగ ముగింపు ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న రూ.2 లక్షల రుణమాఫీ కింద రూ.2747 కోట్లను విడుదల చేశారు. భూత్పూరు మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన రైతులకు లాంఛనంగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో 2 కోట్ల ఎకరాల భూమి ఉందని, కేవలం 1300 ఎకరాలు సేకరించి.. పారిశ్రామి కంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇద్దామనుకుంటే. అమాయక గిరిజనులను అడ్డుపెట్టుకొని లగచర్లలో మంటలు రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌పై, అధికారులపై దాడి చేసే వరకు వివాదం చేశారని ధ్వజమెత్తారు. రైతులు భూములు ఇస్తే తానేమైనా చాపలా చుట్ట చుట్టుకొని కొండారెడ్డి పల్లికో, హైదరాబాద్‌కో తీసుకుపోతానా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని, హరీశ్‌రావు, కేటీఆర్‌లకు ఫామ్‌హౌసలు ఉన్నాయని తెలిపారు. రైతుకు భూమి తల్లి లాంటిదని, భూసేకరణలో కొంత నష్టం జరిగినా.. రూ.10 లక్షలు కాకపోతే రూ.20 లక్షల చొప్పున ఇస్తానన్నారు. సంతకం పెట్టి ఇంటికి తెచ్చి ఇస్తారని, సహకరించాలని కోరారు. ఇంటికో ఉద్యోగం వస్తే ఒక తరం రాతే మారిపోతుందని తెలిపారు.

**ఎవరు అడ్డొచ్చినా ఆగదు..**

ఎవరు అడ్డొచ్చినా, ఆటంకాలు సృష్టించినా.. తనను ఆశీర్వదించిన కొడంగల్‌కు పరిశ్రమలు తీసుకెళ్లి తీరతానని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. అక్కడి యువతకు 25 వేల ఉద్యోగాలు ఇచ్చి అభివృద్ధి చేసుకుంటానని, తనను ఆదరించి, ఆశీర్వదించిన ప్రాంతం రుణం తీర్చుకుంటానని ప్రకటించారు. నల్లమలలో పులులను, మృగాలను చూసిన తనకు మానవ మృగాలంటే భయం లేదని వ్యాఖ్యానించారు. "మొసలికన్నీరు కారుస్తున్న హరీశ్‌రావ్.. మల్లన్నసాగర్‌లో బీఆర్ఎస్ అరాచకాలను భరించలేక చితి పేర్చుకొని సజీవ దహనమైన రైతు మల్లారెడ్డి ఇంటికి పోదామా?" అని రేవంత్ ధ్వజమెత్తారు. పనిచేసే క్రమంలో తాము చేసింది చెప్పుకోవడం మరిచిపోయామని, కష్టపడి పనిచేయడం తప్ప.. పాలమూరు బిడ్డలకు ఏమీ తెలియదని వ్యాఖ్యానించారు. ఇకపై తాను ఎవరినీ ఏమీ అనదలచుకోలేదని, రైతులే తనకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ప్రభుత్వ అభివృద్ధిని నలుదిక్కులా చాటాలని, ఒక్కో రైతు ఒక్కో రేవంత్‌రెడ్డి కావాలని అన్నారు.

**అప్పుల కుప్పగా మార్చారు..**

సమైక్య పాలనలో సీమాంధ్ర వారు పాలమూరును అభివృద్ధి చేయలేదని ఉద్యమం చేసి స్వరాష్ట్రాన్ని తెచ్చుకుంటే.. పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బాధ్యతగా పనిచేస్తూ రూ.60 వేల కోట్ల రుణాలు చెల్లించామని చెప్పారు. రుణమాఫీ, కనీస మద్దతు ధర, ఉచిత విద్యుత్, పంటలకు బోనస్.. వంటివన్నీ కాంగ్రెస్ పార్టీ పేటెంట్లు అని చెప్పారు. నెహ్రూ హయాం నుంచి కాంగ్రెస్ పాలనలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు ఎంత వరద వచ్చినా నిటారుగా నిలబడి నేటికీ రైతుల సేవలో ఉన్నాయని తెలిపారు. కానీ, రూ. 1.02 లక్షల కోట్లు ఖర్చు చేసి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం కుప్పకూలిందని విమర్శించారు. కాళేశ్వరం నుంచి నీరివ్వకున్నా 66 లక్షల పైచిలుకు ఎకరాల్లో రైతులు వరి సాగు చేసి రికార్డు స్థాయిలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశారని చెప్పారు.


- బీఆర్ఎస్ నాయకుల మాయమాటలను నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు
- గిరిజనులను అడ్డం పెట్టుకొని లగచర్లలో మంటలు రేపారు
- గతంలో భూసేకరణ చేయకుండానే ప్రాజెక్టులు కట్టారా?
- ఎవరు అడ్డొచ్చినా కొడంగల్‌కు పరిశ్రమలు తీసుకొస్తా
- 25 వేల ఉద్యోగాలిచ్చి.. అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా
- దేశంలో పది నెలల్లోపే 21 వేల కోట్ల రుణమాఫీ ఘనత మాదే
- సంక్షేమ పథకాల కోసం అప్పులు తేలేదు.. భూములు అమ్మలేదు
- అప్పుడు వరి వేస్తే ఉరే అన్నారు.. ఇప్పుడు బోనస్ ఇస్తున్నాం
- పాలమూరుకు ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తాం
- కేసీఆర్ ఎవరినీ కలవలే.. రేవంతన్నా అంటే పలుకుతున్నా
- రైతు సదస్సు ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- నాలుగో విడత రూ.2747 కోట్ల రుణమాఫీ

### రైతుబంధును శాశ్వతంగా
# బంద్ పెట్టే కుట్ర

**బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు**

**ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్**

**కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**తొలి సమయం, హైదరాబాద్, నవంబర్ 30:** ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బంద్ చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు.

## ఇద్దరు గగనయాన యాత్రికులకు ప్రాథమిక శిక్షణ

**బెంగుళూరు, నవంబర్ 30:** అమెరికా అంతరిక్ష శిక్షణా కేంద్రం నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆధ్వరంలో.. ఇద్దరు భారతీయ వ్యోమగాములు అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. అయితే ఆ ఇద్దరికి చెందిన ప్రాథమిక శిక్షణ పూర్తి అయినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రైమ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, బ్యాకప్ గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ .. అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. ఏక్సియమ్ మిషన్ 4 కోసం ఈ ఏడాది ఆగస్టు నుంచి వాళ్లు శిక్షణలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో పేర్కొన్నది. ఆ శిక్షణ సమయంలో.. మిషన్ సంబంధిత గ్రౌండ్ ఫెసిలిటీ టూర్స్, మిషన్ లాంచ్ ఫేస్, స్పేస్‌ఎక్స్ సూట్ ఫిక్స్ చెక్స్, ఫుడ్ ఆప్షన్స్ గురించి శిక్షణ తీసుకున్నారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ గురించి కూడా భారతీయ వ్యోమగాములు శిక్షణ పొందారు.

# మహా సస్పెన్స్ కంటిన్యూ..

**- మహారాష్ట్ర సీఎం రేసులోకి మురళీధర్ మోహెూల్?**

**- సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం**



**ముంబై, నవంబర్ 30:** మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం%౫% షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహెూల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహెూల్ స్పందించారు.. (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహెూల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది.

# ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు

**- కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం - ఉప్పాడ తీరంపై తీవ్రం ప్రభావం**

**- పలు జిల్లాల్లో భారీ వర్షాలు - కోత బారిన తీరప్రాంత గ్రామాలు**

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన - అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి,నవంబర్ 30:** ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రోడ్లపై నీరు కూడా నిలుస్తోంది. పెన్నానదిలోకి వర్షపు నీరు పెరుగుతోంది. తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది.

## గురుకుల బాటతో
# కాంగ్రెస్‌లో వణుకు

**నాణ్యమైన భోజనం అందకపోవడంతో**

**రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్, నవంబర్ 30:** గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు.

# గురుకుల బాట పట్టిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**- మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్సియల్ స్కూల్ తనిఖీ చేశారు**

**- విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు - నాణ్యతలేని భోజనంతో విద్యార్థుల అవస్థలు**



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, నాణ్యతలేని భోజనం పెట్టి ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆసుపత్రుల పాలు అవుతున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆరోపించారు శనివారం మొగుళ్ళపల్లి, శాయంపేట మండల కేంద్రాల్లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్సీయల్స్ పాఠశాలలను మరియు శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులను, ఉపాధ్యాయులను సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు పట్టిక, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, కిచెన్ మరియు స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శాయంపేట మహత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో అన్నం మెత్తగా అయినట్టు ఆయన గమనించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ తో నాణ్యమైన బియ్యంతో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బాత్రూంల డోర్స్ లేవని వాటిని వెంటనే రిపేర్ చేయించాలని కోరారు. అక్కడినుండి పెద్దకోడెపాక గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఇంటి వద్ద నుండి భోజనం తెచ్చుకుంటున్నారనే వార్త రావడంతో పాఠశాలను తనిఖీ చేశారు.

ఆ పాఠశాలలో భోజనం సరిగ్గా ఉండడం లేదని, మధ్యాహ్న భోజనం ఇంటి నుండే తెచ్చుకున్నామని వారి వెంట తెచ్చుకున్న బాక్సులను చూపించి మాకు నాణ్యమైన భోజనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చొరవ చూపాలని విద్యార్థులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కోరారు అన్నారు . నేటి నుండి విద్యార్థులకు సరిపడే నాణ్యమైన భోజనం వడ్డించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థుల టాయిలెట్స్ లో ట్యాప్స్ లేవని, కాంపౌండ్ వాల్ యొక్క గేట్ లేదని దానితో రైతులు, విద్యార్థుల తల్లి తండ్రులు స్కూలోకి పర్మిషన్ లేకుండా రావడం,వారి పిల్లల్ని తీసుకెళ్లడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం తెలిపారు. అలాగే వేడి నీళ్ళు రాకపోవడంతో విద్యార్థులు రెండు రోజులకు ఒక్కసారి స్నానం చేయడం వల్ల చర్మ వ్యాధులు రావడంతో పాటు అనారోగ్యం బారిన పడుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ గారు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి విద్యార్థులకు సోలార్ హీటర్స్ ఏర్పాటు చేసి వేడి నీటిని అందించాలని, అదే విధముగా బాత్ రూమ్స్ లో ట్యాప్స్, రైతులతో మాట్లాడి కాంపౌండ్ వాల్ గేట్ మరియు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా కోరారు. భూపాలపల్లి జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ఈ విద్యా సంవత్సరంకు సంబంధించిన దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేయాలని సంబంధిత కమిషనర్ కోరారు. ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్ వైఫల్యంతో జరిగిన విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పై బీఆర్ఎస్ పార్టీ హస్తం ఉందని మంత్రి సీతక్క ఆరోపించడం చాలా దురదృష్టకరమని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక్క ఐపీఎస్ అధికారి అయ్యి విద్యార్థుల భవిష్యత్తు మంచిగా ఉండాలనే ఉద్దేశ్యంతో దాదాపు 15 సంవత్సరాలు గురుకుల పాఠశాలల చైర్మన్ గా పనిచేసి, గురుకుల పాఠశాలల విద్యావ్యవస్థను పటిష్ఠం చేశారన్నారు. అలాంటి వారిపై విష ప్రచారం చేయడం సరికాదని హెచ్చరించారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేయాల్సింది పోయి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ప్రతిపక్షం పై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఫోన్ లో మాట్లాడి విద్యార్థులకు దుప్పట్లు, సోలార్ వాటర్ హీటర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు అవసరం అయితే జిల్లా డి ఎం ఎఫ్ టి నిధులను వాడుకోవాలని సూచన చేశారు. ఆయన వెంట శాయంపేట,మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీ జె.చెన్నయ్య చేతుల మీదుగా

# శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులకు నాసా కిట్స్ వితరణ

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 30**
స్థానిక కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ ఏరో నాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా ) ప్రాజెక్టులో పాల్గొన్నవారికి కిట్స్ వితరణ చేయడం జరిగింది. పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ చైతన్య అంటేనే విద్యార్థినీ విద్యార్థులకు, వారి భవిష్యత్తుకి ఒక భరోసా అని అన్నారు ఇందులో చదివే విద్యార్థిని విద్యార్థులకు అద్భుతమైనభవిష్యత్తు ఉంటుందని అన్నారు ఉపాధ్యాయుల సూచనల మేరకు కష్టపడి చదివి శిఖరాల అధిరోహించాలని అన్నారు. భూమి నివాసయోగ్యం కానీ సమయంలో అంతరిక్షమే ప్రత్యామ్నాయంగా ఉంటుందని అన్నారు ఆమోదయోగ్యమైన వాతావరణం, మరియు పరిసరాలు గురించిన అవగాహన కలిగి ఉన్నందుకు విద్యార్థులని అభినందించారు. అనంతరం నాసావారిచే తయారు కాబడిన టీ షర్టు,పెన్ను మరియు నోట్ బుక్ విద్యార్థులను విద్యార్థుల కు అందజేసి వారిని ఉత్సాహపరిచారు. అంతేకాకుండా వారి ఉజ్వల భవిష్యత్ కి పలు సూచనలు చేసిఉత్సాహపరిచారు. ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి మధు మాట్లాడుతూ ..జిల్లాగ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అందించే విధంగా శ్రీ చైతన్య టెక్నో కర్కిలం ఉంటుందని, వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం చేతన్ మాధుర్



కోఆర్డినేటర్ కృష్ణారావు డీన్ నరేష్, సి-ఇంచార్జ్ లక్ష్మీనారాయణ , ప్రైమరీ ఇంచార్జిలు రాఫాత్ మేడం, సుష్మిత మేడం,ఏవో సుధాకర్ గారు, పిఈటి యాకన్న గారు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనికార్యక్రమం విజయవంతం చేశారు.

# విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

**కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్**

**వరంగల్, నవంబర్ 30:** విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజేపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో రైల్వే ఓబర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. ఈ ప్రాంతం అభివృద్ధికి భారీగా నిధులు ఖర్చు చేశాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.

## ఆదిలక్ష్మి అలంకారంలో అమ్మవారు

**అమరావతి, నవంబర్ 30:** తిరుచానూరు కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజు ఉదయం పద్మావతి అమ్మవారి ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలు అలిమేలుమంగకు అత్యంత ప్రీతిపాత్రమైనవని వేద పండితులు తెలిపారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం చేకూరుతుందని విశ్వాసమని పేర్కొన్నారు. మధ్యాహ్నంశ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుందని వెల్లడించారు. రాత్రి పద్మావతి అమ్మవారు సింహ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారని వివరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 30:**
భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, కాశింపల్లి, జంగేడు తో పాటు భూపాలపల్లి గ్రామీణ మండలం గుడాడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ% రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం తూకం విషయంలో రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

**దొరలచెంత చేరి కుట్రలు**

## చేస్తున్నావు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 30:**
దొరల చెంత చేరి కుట్రలకు తెర తీస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ పద్ధతి మార్చుకో లేకుంటే మూల్యం చెల్లిస్తావని డోర్నకల్ నియోజకవర్గ కొరివి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అంబటి వీరభద్రం గౌడ్ ఆర్ఎస్ ప్రవీణ్ పై నిప్పులు చెరిగారు.కురవి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచిత వ్యాఖ్యలకు స్పందించారు విద్యార్థుల మెస్ చార్జీలు పెంచిన సీఎం రేవంత్ రెడ్డిని హర్షించకుండా నాలుక అడ్డం వేస్తున్న నీ విజ్ఞతకు నిన్ను వదిలేస్తున్నామని అన్నారు నీ జమానాలో పనిచేసిన పాత అధికారులతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం తోనే కుట్రలు చేస్తున్నావని ఆరోపణలు చేశారు, కేటీఆర్ కు నువ్వు అమ్ముడుపోయిన విధానం మాకు తెలుసునని ఎద్దేవా చేశారు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు నువ్వు చేసే గుడిలోయత్నాలు కాంగ్రెస్ పార్టీ గమనిస్తుందని అన్నారు అధికారం వచ్చి ఒక సంవత్సరం కాలేదు అవగాహన లేని మాటలతో కాంగ్రెస్ పార్టీ సహనానికి పరీక్ష పెడుతున్నావు అని అన్నారు.. మిడిసి పడకండి టైం ఇవ్వండి ప్రజా పాలన విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసి సంక్షోభంలో పడేసిన వారిని వదిలేసి సంకుచితత్వ మొండి ధోరణితో అడ్డగోలు మాటలకు తెరతీసావని అన్నారు.. పెద్ద చదువు చదివావు కనీసం నైతికత లేని మాటలతో దొరల మనసు గెలవాలని చూస్తున్నావ్ అని అన్నారు.. నువ్వు ఎన్ని బురిడీలు కొట్టించినా తెలంగాణలో నీకు సపోర్ట్ చేస్తున్న టిఆర్ఎస్ దొరలకు భవిష్యత్తు లేదని తెగేసి చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రజనీకాంత్ కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ కురవి మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అంబటి వెంకటనారాయణ. కురవి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దయ్యాల శ్రీధర్ దయ్యాల మనోజ్ కటకం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి**
**సమన్వయకర్త కోఆర్డినేటర్‌గా**

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 30:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలకు భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ గా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిని నియమించినట్లుగా ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి ఒక సంవత్సరం పూర్తి కాబోతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలకు కోఆర్డినేటర్ గా వెన్నం శ్రీకాంత్ రెడ్డి పాల్గొనబోతున్నారు.

# మానుకోట జర్నలిస్టుల్లో అగ్గి రాజేసింది ఎవరు..

## – జర్నలిస్ట్ సంఘాలా...! అధికారులా..

- నామ్స్ ప్రకారం బిలో పవర్టీ పేరున వేరువేరు మండలాల, జిల్లాల వారికి జిల్లా కేంద్రం లో ఇండ్లు ఇవ్వరాదు అనే మార్గదర్శకాలు ఉన్నాయి..
- ఎక్కడ పడితే అక్కడ అక్రమంగా బీపీఎల్ కింద ఎన్ని సార్లు ఎంత మందికి ఇస్తారు...
- అసలు జర్నలిస్టులకు బిలో పవర్టీ పేరున ఇచ్చేఅధికారం అధికారులకు ఉంటుందా..
- 58 మందిలో ఎంతమంది ప్రస్తుతము ఫీల్డ్ మీద పనిచేస్తున్నారు.. వాళ్ళు ఏ వృత్తుల్లో ఉన్నారు!

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్:**
ఇటీవల 58 మందికి జర్నలిస్టుల పేరున నివేషణ స్థలాలు ఇచ్చారు. మొత్తం 99 మందికి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశాలు ఇవ్వగా ఆ లిస్టును బుట్టదాకలా చేసారు. నికార్సైన జర్నలిస్టులకే ఇండ్లు ఇచ్చామని 58 మంది లిస్టును తయారు చేశారు.. అప్పటినుండి ఇప్పటివరకు సుమారు సంవత్సరం నుండి మానుకోటలో జర్నలిస్టుల మధ్యన అగ్గి రాజుకున్నది. 58 మందికి ఇచ్చారు కానీ వాళ్లంతా ఫీల్డ్ మీద ప్రస్తుతం పని చేస్తున్నారా! అసలు వాళ్లకు అక్రిడేషన్ కార్డ్స్ ఉన్నాయా! ఒక్కొక్కరు ఎన్నెన్నిసార్లు తీసుకున్నారు! అనే కోణంలో అధికారులు ఇన్వెజిగేషన్ చేయలేదు,కాబట్టి ప్లాట్లు రాని జర్నలిస్టులు కోర్టుకు వెళ్లగా, కోర్టు మందలించిన ప్రకారం అధికారులు 58 మంది లబ్ధిదారుల్లో అర్హత లేని వారిని తీసివేయాలి, కోర్టుకు వెళ్లిన 16 మందిలో అర్హత ఉన్న వారెవరో గుర్తించి ఫ్రెష్ గా జాబితా తయారు చేయాల్సి ఉంటుంది.. గత డిపిఆర్ఓ శ్రీనివాస్ రావు మరియు ప్రస్తుతం ఉన్న ఎమ్మార్వో అర్హతలేని వారిని తీసేస్తాము అని కోర్టుముఖంగా చెప్పారు,ఇంకా ఎన్ ఓ సి ఇవ్వలేదు, ఫిజికల్ గా హ్యాండోవర్ చెయ్యలేదు అన్నారు.వారు చెప్పిన ప్రకారంగా మునిసిపాలిటీ వారు డోర్ రిజిస్ట్రేషన్లు ఇవ్వరాదు.. విద్యుత్ శాఖ వారు ఎన్వోసీ చూశాకనే కాలనీకి కావలసిన ఏర్పాట్లకు క్లీన్ చిట్ ఇవ్వవలసి ఉంటుంది కానీ మునిసిపాలిటీ అధికారులు కొంతమందికి డోర్ రిజిస్టర్ లు ఇచ్చారని అందుకే నిర్మాణాలు జరిగిపోతున్నాయి అనే అనుమానాలకు తావిస్తోంది..

**దొంగలంటే అధికారులకు ప్రేమ ఎందుకు!**
అక్రమ విధానాలతో ప్లాట్లు కొట్టేసారని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పెడచెవిన పెడుతున్నారు అనే అనుమానాలకు తావిస్తోంది. లబ్ధిదారులైన 58 మందిలో ప్రధాన పత్రికల్లో పని చేసే వారు ఇద్దరు ఉన్నారు, ఇద్దరిలో ఒకాయన క్రిమినాలిటీ చెప్పడానికి తలవంపుగా అసహ్యంగా ఉంటుంది..
జిల్లా కేంద్రంలో ప్రధాన పత్రికలో పనిచేస్తూ అక్రమ రియల్ ఎస్టేట్, అవినీతి అధికారుల నిగ్గు తేల్చడానికి బదులు వ్యక్తిగత లాబీలు చేసుకోవడానికి తెర తీశాడు, ప్రధాన పత్రికను అడ్డం పెట్టుకొని సాగిల పడుతూ.. అడ్డ దారులు వెతుకుతున్నాడు ఇతడి ఫ్యామిలీ కూడా ప్రభత్వ ఉద్యోగి, బ్యాంక్ లో ఇ ఏం ఐ లు కడుతోంది. బిలో పవర్టీ కింద అక్రమంగా ప్లాట్ తీసుకున్నాడు..
అధికారులను బురిడీ కొట్టించి మరీ ఘోరంగా తోటి జర్నలిస్ట్ కు అన్యాయం చేసాడు లబ్ధిదారులు 58 మందిలో 40వ సీరియల్ నెంబర్ లో ఉన్న ఓ జర్నలిస్ట్ భార్యకు ఉద్యోగం ఉన్నది,అర్హతలేదంటూ పుండకోరు మాటలతో, అధికారుల ముందు మోకరిల్లి అతన్ని తొలగించాడు,ఆ పేరున ఇతని పేరు ఎక్కించుకున్నాడు..గెజిట్ అయ్యాక పేరు తొలగించడం సుమారు 6నెలలు పడుతుంది, కానీ తెల్లవారే సరికి లిస్టు లో ఉన్న పేరును వైట్నర్ తో చెడి పేశాడని..అసలు కలెక్టర్ కు సంబంధం లేకుండానే గతం లో పనిచేసిన డీపీఆర్ ఓ కలెక్టర్ ను మిస్ గైడ్ చేశాడని టాక్ నడుస్తోంది అసలు ఆ లిస్టు పై కలెక్టర్ సంతగానికి బదులు ఏదైనా గందరగోళం జరిగిందా! ఆ సంతకం ఎమ్మార్వో దా లేక డీపీ ఆర్ ఓ దా అనే అనుమానాలకు తావిస్తోంది.. కనుక 58మందిలిస్టు %జుఖఱ% ఎవరి సంతకం ఉన్నది, ఆ సంతకానికి జెన్యూనిటీ ఉన్నదా అనే కోణం లో అధికారులు చర్యలు తీసుకోవాలి అనే అభిప్రాయాలి ఉన్నాయి గతంలో సిద్దిపేటలో జర్నలిస్ట్ కోటా కింద 220 గజాలప్లాట్ కూడా తీసుకున్నాడు.అంటే 2సార్లు తీసుకున్నాడు ఇంకొక జర్నలిస్ట్ మిత్రుడు భార్య పేరున డబుల్ బెడ్ రూమ్ తీసుకున్నాడు నేరనట్లుగా



58మందిలో కూడా ఉన్నాడు అంటే బిలో పవర్టీ పేరున ఒకే జిల్లాలో రెండు సార్లు తీసుకోవడానికి జర్నలిస్ట్ కార్డు ద్వంద ప్రమాణాలు పాటించడానికి అధికారులు దోహదం చేశారన్నమాట.. అంటే ప్రధాన పత్రికల్లో పని చేస్తే.. అధికారులు చూసీచూడనట్లు ఉంటారని తెలుసుకోవాల్సి ఉంటుంది..
అధికారులకు జర్నలిస్టులకు ఉండే ఈ బంధాన్ని ఎలా అర్థం చేసుకోవాలో వీరిద్దరికీ ప్లాట్స్ ఇవ్వడంలో ఉన్న మతలబు ద్వారా తేటతెల్లం అవుతోంది 58 మందిలో బిలో పావర్టీ మార్గదర్శకాల ప్రకారం అర్హులు అయిన వారు ఒక్కరు ఇద్దరూ లేదా ఐదుగురు ఉంటారు.. వారు కూడా నిజమైన జర్నలిస్టులు కాదు.. బిలోపవర్టీకింద జర్నలిస్ట్ కార్డు లేని వాళ్లకు ఇచ్చారు. కనీసం 25 సంవత్సరాలు నిండని పిల్లలకు ప్లాట్ ఇచ్చారు. అర్వత అనర్వత పేరున జర్నలిస్టులను విభజిస్తూ సంకుచితత్వ ధోరణితో అధికారులు 58 మందికి ఫ్లాట్స్ ఇవ్వడాన్ని మానుకోట జర్నలిస్టులోని ఓ వర్గం తీవ్రంగా విబేదిస్తోంది. రోజు రోజుకు ఈ సమస్య మానుకోట జర్నలిస్టుల్లో ఆరని మంటగా తయారు కావచ్చును. చిలికి చిలికి ఓ వర్గం పై ఇంకో వర్గం భౌతిక దాడులకు దిగే అనుమానాలకు తావిస్తోంది. బిపిఎల్ పథకం మార్గ దర్శకాలను వదిలేసిన అధికారులు, అర్హులు కాని వారికి జర్నలిస్టుల ముసుగులో జరిగిన తాతంగానికి. కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి అసలు..సుప్రీం కోర్టు ఇటీవల చెప్పిన ప్రకారంగా జర్నలిస్తులకు ఓ వర్గానికి ఇవ్వడం ఇంకోవర్గానికి ఇవ్వక పోవడం మంచి పరిణామం కాదు కనుక జర్నలిస్టు లకు నీవేషణ స్థలాలు ఇవ్వొద్దు అన్నది.కనుక జర్నలిస్ట్ ల పేరున జరిగే దందాను కలెక్టర్ వెంటనే తెరధించి, రెండువర్గాల్లో ప్రశాంతం వతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలి, అధికారులు ఎవరి పక్షాన ఉండకుండా.. కోర్టు మార్గదర్శకాల ప్రకారం.. అందరికీ సమన్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్యాయం జరిగిన జర్నలిస్టులు కోరుకుంటున్నారు.

# ఎఐటియుసి పై తప్పుడు విమర్శలు చేస్తున్న హెచ్ఎంఎస్ విధానాలు ఖడించాలి

**డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 30 :**
ఎఐటియుసి పై హెచ్ఎంఎస్ యునియన్ రియాజ్ అహ్మద్ చేస్తున్న తప్పుడు విమర్శలను మానుకోవాలని లేకుంటే కార్మికులు తగిన బుద్ధి చెబుతారని,అన్నారు కార్మికులు హెచ్ఎంఎస్ విధానాలను ఖండించాలని అన్నారు డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్సంవత్సరాలుగా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న వాటిని పరిష్కరించడం కొసం గుర్తింపు సంఘంగా ఇటీవల 28-11-2024 న డైరెక్టర్ల స్థాయిలో నిర్మణాత్మక సమావేశం నిర్వహించారు అన్నారు ఎఐటియుసి గా కార్మికుల సమస్యలు ఎకాబిప్రాయం కుదిరింది అన్నారు ప్రధాన అంశాలపై శాశ్వత ఓప్పందం జరిగింది అన్నారు వీటిని జీర్ణించుకోలేక రియాజ్ అహ్మద్ తప్పుడు వాఖ్యలు చెస్తున్నాడని అన్నారు పది సంవత్సరాల నుంచి ఒక్క సమావేశం జరగని రోజుల్లో నోరుమూసుకొని కూర్చొని నేడు నీతులు వల్లిస్తున్నాడుఅన్నారు సొంత కార్యకర్తలను కాపాడుకొలేని వాడు ఎఐటియుసి ఓప్పందాలపై తప్పుడు విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్లు వుంది అని అన్నారు ఎఐటియుసి ఆద్వర్యంలో జరిగిన నిర్మాణాత సమావేశంలో లిమైనింగ్ స్టాఫ్ సూపర్ వైజర్స్ కు టేన్నికల్ సూపరవైజర్స్ కు సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ మరియు సుమారు 80 మంది జేఎంటిలు సర్వీస్ నుండి టర్మినేషన్ అయిన వారికి తిరిగి జేఎంటిలు గా ఉద్యోగం చేర్చుకొవాలని అగ్రిమెంట్ చేయడం జరిగింది అన్నారు ఇలాంటి మహత్తర అగ్రిమెంట్ ను చేస్తే అగ్రిమెంట్ లను కించపరిచే విధంగా రియాజ్ అహ్మద్ వ్యవహరించడం దుర్మార్గం అని దుయ్యబట్టారు 80 మంది జేఎంటిలు ఉద్యోగాలు కోల్పోయి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలను గ్రహించిన ఎఐటియుసి నేడు తిరిగి వారికి ఉద్యోగాలు ఇప్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపింది అని వారు అన్నారు పది సంవత్సరాల నుండి నిర్మాణాతక సమావేశాలు లేకపోవడంతో అనేక సమస్యలు మరుగున పడ్డాయని వాటిని అన్నింటినీ ఎఐటియుసి గా యాజమాన్యంతొ జరిగే కార్పొరేట్ నిర్మాణాత సమావేశంలో సాధించడానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు ఇంకా కొన్ని అంశాలపై డిసెంబర్ నెలలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారితో జరిగే సమావేశంలో అగ్రిమెంట్ లను చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు ఎఐటియుసి పై తప్పుడు విమర్శలు చేస్తున్న హెచ్ఎంఎస్ దాని రియాజ్ అహ్మద్ విధానాలను ఎండగట్టాలని ఖండించాలని వారు కార్మికులకు పిలుపు ఇచ్చారు

# ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 30 :**



ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కలుషితానికి కారకులను శిక్షించాలని పిడి ఎస్ యు జిల్లా నాయకులు గంగాధర గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అన్నారు.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ సందర్భంగా ఇల్లందు కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల క్లాసులను బైకాట్ చేసి బందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో, గురుకుల పాఠశాలలో చదువును అభ్యసిస్తుంటే వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని అన్నారు ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకు రావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారే తప్ప విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం లోపంతో ఉండడం వల్ల, కలుషితం అవ్వడం వల్ల అనేకమంది విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్న పరిస్థితి ఉన్నది అన్నారు మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో 2సార్లు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడంతో ఫుడ్ పాయిజన్ కావడంతో జిల్లా అధికారుల పర్యవేక్షణ జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్పష్టంగా అర్థం అవుతున్నది.అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ విద్యా శాఖ మంత్రి నీ నియమించ లేదంటే ప్రభుత్వానికి విద్యా వ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు విద్య శాఖ మంత్రి లేకపోవడంతో విద్యా సంస్థల పైన పర్యవేక్షణ కరువైందని, మండల కేంద్రంలో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ , ఇన్చార్జిలను పెట్టి నడిపిస్తున్న పరిస్థితి ఉన్నది అని తెలిపారు. మాగనూరు మండలంలో జరిగిన ఫుడ్పాయిజన్కు కారణా లేంటి అనేది జిల్లా కలెక్టర్ కారణాలను బయటకు చెప్పాలని డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గౌడ్ లారా..గోపా 43వ కార్తీక వనభోజనాలకు రారండి

**- గోపా ఉమ్మడి వరంగల్**
**జిల్లా నాయకుడు వేముల మహేందర్ గౌడ్**

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 30 :**



గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా 43వ కార్తిక వన భోజనాలు గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జీఎస్ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రఘునాథ్ గౌడ్ ల నేతృత్వంలో డిసెంబర్ 1న నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి గౌడ సోదరులంతా రావాలని గోపా ఉమ్మడి జిల్లా ల నాయకుడు వేముల మహేందర్ ఓ ప్రకటన లో పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమానికి గౌడ ప్రజా ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రులు టి దేవేందర్ గౌడ్, జి రాజేశం గౌడ్, వి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసనమండలి శాసనసభాపతి కె స్వామి గౌడ్, మాజీ ఎంపీలు మధుయాష్కి గౌడ్, బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్సీలు నాగపూరి రాజలింగం గౌడ్, గంగాధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బిక్షమయ్య గౌడ్, నందీశ్వర్ గౌడ్ లు అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలలో, ఉద్యోగ వృత్తిలో, వ్యాపార రంగంలో రాణిస్తున్న గౌడ సోదరులంతా హాజరవుతారన్నారు అన్నారు డిసెంబర్ 1న ఆదివారం ఉదయం 8 గంటలకు ఉసిరి చెట్టు వద్ద జరిగే పూజా కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. గోపా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వనభోజనాల కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, గౌడ్ లు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి అవసరమైన వాతావరణం ప్రస్తుతం ఉన్నందున దీన్ని ఉపయోగించుకునే విషయంలో గోపా పెద్దన్న పాత్ర పోషించాలని మేధావి వర్గం సూచిస్తున్న నేపథ్యంలో..గోపా రాష్ట్ర కమిటీ ఆ స్థాయిలో వ్యూహరచన చేస్తుందన్నారు. తెలంగాణలోని హైద్రాబాద్ తో పాటు వివిధ జిల్లాల్లో గోపా బలపడిందన్నారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ హాజరవుతారన్నారు.

## పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# అయ్యప్ప స్వాములకు భవానీలకు సద్ది !





**తొలి సమయం పెడన, నవంబర్ 30**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ హరి హర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఆలయం నందు శ్రీ అయ్యప్ప స్వామి వారి మండల పూజలు పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు శ్రీ అయ్యప్ప స్వామి వారికి 26 రకముల ద్రవ్యములతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి భక్తి పాటలు భజన కార్యక్రమంలో స్వాములు పాడిన పాటలు పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెడన పట్టణ పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు భవానీలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని మంత్రపుష్ప, తీర్థ, ప్రసాదములు స్వీకరించి ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అని శ్రీ అయ్యప్ప స్వామి వారిని స్మరిస్తూ శ్రీ వాసవి క్షేత్రం మారుమోగింది. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటుచేసిన సద్దిలో అయ్యప్ప స్వాములు, భవానీలు, భక్తులు 300 మంది పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు చిట్టూరి పశుపతినాథ్ బాబు, జల్లూరి రాంబాబు కార్యదర్శి జవాజి నాగు ఉత్సవములు కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు తమ్మన రాజశేఖర్, బోదినపల్లి శ్యాం ప్రసాద్, దేసు శ్రీనివాస్ తాడేపల్లి రామకృష్ణ కొల్లిపర పవన్ కుమార్, జల్లూరి సత్యనారాయణ, మాటూరి వెంకటేశ్వరరావు, గోకవరపు నాగరాజు సభ్యులు ఉదయగిరి గోపాల్, కొల్లూరి భాస్కర్, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీతాయారు, ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ, దేసు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి

**- డిసెంబర్ 2 నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు - నియోజకవర్గాల్లో బహిరంగ సభలు**

**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గ నేతలు**



**తొలి సమయం కరీంనగర్, నవంబర్ 30**

కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని బిజెపి ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి నాయకులు తెలిపారు. శనివారం రోజున కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో జరిగాయి. మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం , వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకు సిద్ధమవుతుందని తెలిపారు. అందులో భాగంగా రెండవ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి, అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు. మానకొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తారీఖున ఉంటుందని చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సోన్నాకుల శీను, తిరుపతి , కరీంనగర్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు , జిల్లా అధికార ప్రతినిధులు సిద్ధి సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఎల్‌జీఏ24వ వార్షికోత్సవాలపై

# మావోయిస్టుల లేఖ విడుదల



**తొలి సమయం చర్ల, నవంబర్ 30**

2024 డిసెంబర్ 2 నాటికి పీ.ఎల్.జీ.పి. (ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం)కి 24 సంవత్సరాలు నిండుతాయి. 24 సంవత్సరాల వార్షికోత్సవాలను పురష్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు పీ.ఎల్.జీ.ఏ. వార్షికోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో జరపాల్సిందిగా రాష్ట్రంలోని విప్లవ ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధన కోసం ప్రజాయుద్ధం కొనసాగిస్తున్న పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. తెలంగాణలో శతృవు కల్పించిన ప్రతికూల పరిస్థితుల నడుమ విప్లవోద్యమ ప్రజా పునాదిని బలోపేతం చేయడానికి గత సంవత్సర కాల రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిలో భాగమైన పీ.ఎల్.జీ.ఏ. పార్టీ కమిటీలకు, శ్రేణులకు విప్లవ ప్రజానికానికి, సంఘాలకు, నాయకులకు, కార్యకర్తలకు, మిలిషియాలకు, అరెస్టు అయి భౌతికంగా, మానసికంగా వేధింపులను ధిక్కరించి, మొక్కవోని దీక్షతో దుర్భర జైల్ జీవితాన్ని అనుభవిస్తున్న విప్లవకారులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ మనస్ఫూర్తిగా విప్లవాభివందనాలు తెలియజేస్తున్నది. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు, విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకంలో భాగంగా కగార్ ఆపరేషన్ ఎ పేరుతో కొనసాగిస్తున్న శతృవు దుష్ట పథకానికి తలవంచక భీకర యుద్ధాన్ని త్యాగనిరతితో, అసమాన ధైర్యసాహసాలతో ప్రతిఘటిస్తూ పీ.ఎల్.జీ.ఏ. వార్షిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 254 మంది వీర గెరిల్లాలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఎ తెలంగాణ విప్లవోద్యమ కృషిలో కంపెనీ పార్టీ కమిటీ కార్యదర్శి, కమాండర్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు లచ్చన్న, మంగు, వర్గేష్, ఏరియ కమిటీ సభ్యులు తులసి, రాము, మణిరామ్ సీనియర్ పార్టీ సభ్యులు విజెందర్, కోసి, గంగాల్, లక్ష్మణ్, దుర్గేష్, బుద్రు, రాజులు 13 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దళిత, ఆదివాసీ, మత మైనార్టీ, పీడిత ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం దృఢంగా నిలిచి పోరాడిన కామ్రేడ్ సాయిబాబా 2024, అక్టోబర్ 12 నాడు కన్నుమూశాడు. జే.ఎన్.ఎమ్. కళాకారుడు-ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రడం శ్రీను 2024, అక్టోబర్ 12 నాడు అనారోగ్యంతో కన్నుమూశాడు. విప్లవోద్యమ కృషిలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించిన వీర యోధులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది. తెలంగాణలో మన పార్టీ తాత్కాలిక వెనకంజ వేసి అనేక ప్రతికూలతలను ఎదుర్కొంటుంది. మావోయిస్టు నిర్మూలన కోసం శతృవు సెక్యూరిటీ క్యాంపులు ఏర్పార్చారు. రోడ్లు, కమ్యూనికేషన్, హ్యూమన్, సాంకేతిక నిఘా వ్యవస్థ, వందలాది శతృవు పోలీసు బలగాల కూంబింగ్ లు, దాడులు విప్లవోద్యమ పురోగమనానికి ఆటంకంగా మారాయి. అయిన్పటికీ దృఢ సంకల్పంతో ప్రతికూలతలను అధిగమించి అనేక త్యాగాలు చేస్తూ పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. నిలదొక్కుకుంటుంది. శక్తి మేరకు గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిలో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుంది. మత మైనార్టీలపై, మహిళలపై, దళితులపై, ఆదివాసీలపై భారత ప్రజలపై కొనసాగుతున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాశవిక దాడుల నుండి దేశాన్ని రక్షించడానికి అనేక ప్రచార ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. కగార్ ఆపరేషన్ ను ప్రతిఘటిస్తూనే రాజకీయ ఆందోళనలు చేపట్టింది. పట్టణ, మైదాన, అటవి ప్రాంతాల్లో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ, భూస్వామ్య వ్యతిరేక, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టింది. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాల వైపు కార్మికులను కదిలించింది. దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం కాలరాస్తున్న పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు చేపట్టింది. జల్, జంగల్, జమీన్, అధికారం, ఆస్థిత్వం కోసం చేస్తున్న ఆదివాసీల పోరాటాలకు నాయకత్వం వహించింది. అన్ని రంగాల ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి అండగా నిలబడుతూనే ప్రజల రాజకీయాధికార కల సాధికారతకు గ్యారంటీనిస్తుంది. ఈ ప్రజాందోళల నుండి వర్గ పోరాటాన్ని, ప్రజాయుద్ధాన్ని పెంపొందించాల్సిన అవసరం వుంది. బ్రాహ్మణీయ హిందుత్వ పాలకులు దేశ వ్యాప్తంగా మావోయిస్టు పార్టీ నిర్మూలన కోసం విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకం అమలులో భాగంగా ఆపరేషన్ కగార్ చేపట్టి భయంకరమైన నరసంహార యుద్ధాన్ని కొనసాగిస్తున్న విషయం ప్రజలందరికి తెలిసిందే. 2047 వరకు బ్రాహ్మణీయ హిందుత్వ రాజ్యాన్ని నిర్మించడమే ప్రధాన లక్ష్యంగా బీకర యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. హిందుత్వ రాజ్యం కల సాధికారత కోసం "వికసిత్ భారత్" అని అంటున్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపిల లక్ష్యానికి అడ్డంకిగా మారిన సంస్థలను, శక్తులను నిర్మూలిస్తున్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని, ముఖ్యంగా మావోయిస్టు భావజాలాన్ని తుడిచి పెట్టాలని పెట్టుకున్నారు. హిందుత్వ వ్యతిరేక భావజాల సెక్యులర్ శక్తులను అర్బన్ నక్సలైట్స్ అనే ముద్ర వేసి అణిచివేస్తున్నారు. ప్రశ్నించే ప్రజాస్వామిక శక్తుల గొంతుకలను నులిమి వేస్తున్నారు.

తెలంగాణలో ఆర్ఎస్ఎస్, బీజేపిల లక్ష్యాన్ని పరిపూర్తి చేయడానికి రేవంత్ రెడ్డి (కాంగ్రెసు) ప్రభుత్వం కంకణం కట్టుకుని పని చేస్తుంది. సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య, కార్పొరేట్ల లాభాల పల్లకిని భుజానికెత్తుకొని మోస్తున్నది. రాష్ట్రాన్ని కార్పొరేట్లకు కట్టపెట్టడానికి ఆర్థిక అభివృద్ధి పేరుతో సులభతర వాణిజ్య విధానం అమలు చేస్తూ కార్పొరేట్ సంస్థల విస్తృత పెట్టుబడులను ఆహ్వానిస్తున్నది. పర్యావరణాన్ని దెబ్బతీసే గనులను, పర్యాటక కేంద్రాలు, ఫార్మాసిటీ, నేవి రాడార్ వంటి వినాసకర అభివృద్ధిని తీవ్రతరం చేస్తున్నది. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం, అడవుల కార్పొరేటీకరణ, భూముల కార్పొరేటీకరణ, వ్యవసాయ, సేవా, పారిశ్రామిక రంగాల కార్పొరేటీకరణ ఇలా సర్వం దేశీయ, విదేశీ దోపిడి వర్గాలకు అప్పగిస్తున్నది. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దోపిడి అనుకూల విధానాలను దూకుడుగా అమలు చేస్తుంది. పౌర ప్రాథమిక హక్కులను, జీవించే హక్కును కాల రాస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టిన సంవత్సర కాలంలో శతృవు సాయుధ బలగాల ద్వారా కర్రెగుట్ట, రఘునాథపాలెం, దామెరతోగు అడవుల్లో దళాలపై దాడులు చేయించి 10 మంది విప్లవకారులను పొట్టన పెట్టుకుంది. జూన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి మావోయిస్టు పార్టీ నిర్మూలన కొరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు బడ్జెట్ తో పాటు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను కెటాయించాలని కోరారు. ఆగస్టు 24 ఎ నాడు ఛత్తీస్ గడ్ రాష్ట్ర రాజధాని రాయ్ పూర్ లో జరిగిన సమావేశానికి, అక్టోబర్ 7న న్యూఢిల్లీలో జరిగిన వార్షిక సమావేశానికి రాష్ట్రం నుండి హాజరవుతూ 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలించాలనే దుష్ట పథకాన్ని అమలు చేయడానికి పూనుకుంటున్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించడం

# ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**గ్రేటర్ వరంగల్ కమిటీలో స్వల్ప మార్పులు**

**గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా ఉచత శ్రీకాంత్**

**గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల ఎన్నికల ఇన్చార్జిగా కోమాండ్ల శ్రీనివాస్**

**హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా విసంపల్లి నగేష్, ప్రధాన కార్యదర్శిగా భీమిలి అరుణ**



**తొలి సమయం, హనుమకొండ, నవంబర్ 30**

ప్రజా సమస్యలపై స్పందించడం అనేది ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని బాధ్యతగల భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ అవినీతి అక్రమాలను ప్రశ్నించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. హనుమకొండ పట్టణంలో జరిగిన గ్రేటర్ వరంగల్ ఎన్ హెచ్ ఆర్ సి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీల నిర్మాణం చేశామని త్వరలో కార్యచరణ ప్రకటించబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి జిల్లా కమిటీ నిర్మాణంలో మేధావులు విద్యావంతులు ఎందరో మహానుభావులు సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో స్వల్ప మార్పులు చేసి నియామకాలు అందించారు.

గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా: ఉచత శ్రీకాంత్, వరంగల్ హనుమకొండ జిల్లాల ఎన్నికల ఇన్చార్జిగా: కోమాండ్ల శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధిగా: కోల మానస, హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులుగా: విసంపెల్లి నగేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా: భీమిలి అరుణ, తదితరులకు నియామక పత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోరపూడి భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, బేతు శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు భానోత్ నెహ్రూ నాయక్, గూడూరు నరేందర్, సంయుక్త కార్యదర్శి వేల్పుల మణెమ్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, జిల్లా ప్రధానకార్యదర్శి సంగెం రమేష్, సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమ్యశ్రీ, అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నరిగె ఓదెలు, హన్మకొండ మండల అధ్యక్షులు వంగాల రాజశేఖర్, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ స్కూల్లో సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం శిక్షణ : పాయం.సురేష్



**తొలి సమయం, తాడ్వాయి, నవంబర్ 30**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం శనివారం నాడు సూర్య షో టోఖాన్ అకాడమీ ములుగు జిల్లా స్థాయి అసోసియేషన్ సమావేశం బిర్స ముండా యూత్ కామరం కమిటీ హాల్ లో సమావేశం సూర్య షాటోఖాన్ ఫండర్, తెలంగాణ పోలీస్ ట్రైనింయింగ్ క్యాంపు కోచ్ పాయం సురేష్ అధ్యక్షుత న సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిది గా ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, ఆశ్రమ స్కూల్ ల లో సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం శిక్షణ నేర్పించాలి అని అన్నారు ఐటీడీఏ ద్వారా పోత్సాహం కరేట్ మాస్టర్ లకు అందుతు అన్నారు, ఫిసికల్ డైరెక్టర్ గడ్డం లక్ష్మినారాయణ గారు మాట్లాడుతూ కరాటే క్రీడా ద్వారా ఆరోగ్యం గా ఉంటారు, స్పోర్ట్స్ కోట లో ఉద్యోగలు కూడా సదీస్తారు అన్నారు ఫౌండర్ అధ్యక్షులు పాయం సురేష్ గారు మాట్లాడుతూ క్రమశిక్షణ తో విద్య నేర్చుకోవాలి సీఎం కప్ టోర్నమెంట్ కి గ్రామీణ క్రీడాకారులు ను సిద్ధం చేయాలి అన్నారు ఈ సమావేశం లో ములుగు జిల్లా లలో ఉన్న అన్ని మండలం నుండి తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపూర్, వాజేడు, గోవిందరావుపేట, వెంకటాపూర్, కన్నాయిగూడెం, మాస్టర్స్ చెంద హనుమంత్, మురళి, మహేష్, బాలాజీ, హనుమంత్, సంతోష్, రవి, స్వామి, లక్మణమూర్తి, రామారావు, నిరంజన్ పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి గుర్తింపు పై అవగాహన కార్యక్రమం

**తొలి సమయం చర్ల, నవంబర్ 30**

చర్ల కొయ్యురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆదేశానుసారం శనివారం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో(ఎల్ సి డి సి ) లేపెర్సీ కేసు డిటెక్షన్ కాంపెయిన్ పై ఏఎన్ఎం లకు మరియు ఆశ కార్యకర్తలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 2 నుండి 15 తారీకు వరకు ఆశా కార్యకర్తలు ఉదయం 6:00 నుండి 9:00 వరకు వారి పరిధిలో గల ఇండ్లను సందర్శించి లెప్రసీకి సంబంధించిన మచ్చలు ఏమైనా ఉన్నాయేమో గుర్తించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ , ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.




TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101